RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | శుక్రవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 302 | నవంబర్ 07, 2025 | వెల : రూ.3-00



ఎవడబ్బా జాగీరు కాదు

3లో..

# హ్యాట్సాఫ్.. 'హైడ్రా'

- స్వతంత్ర ఏజెన్సీకి కృతజ్ఞతల వెల్లువ
- వరద ముప్పు నుంచి కాపాడినందుకు ప్రజల హర్షం
- ర్యాలీలు నిర్వహించి హైడ్రా ఆఫీసర్లకు జనం అభినందనలు




**వేద న్యూస్, హైదరాబాద్, ప్రతినిధి:**

హైదరాబాద్ నగరంలోని అనే కాలనీవాసులు హైడ్రాకు హ్యాట్సాఫ్ చెబుతున్నారు. ప్రజల నుంచి స్వతంత్ర ఏజెన్సీకి కృతజ్ఞతల వెల్లువ కొనసాగుతోంది. నగరంలో వరద ముప్పు నుంచి అనేక కాలనీలను తప్పించిన హైడ్రా వ్యవస్థకు జనం జేజేలు పలుకుతున్నారు.

**- హైడ్రా ఎంటరయితే సమస్యలు సాల్వ్**

అమీర్‌పేట, శ్రీనివాస్‌నగర్, గాయత్రీనగర్, కృష్ణనగర్, అంబేద్కర్‌నగర్ ప్రాంతాల నివాసితులు ర్యాలీలు నిర్వహించి హైడ్రా అధికారులకు అభినందనలు తెలిపారు. మైత్రివనం వద్ద ప్లకార్డులు ప్రదర్శించి, వరదలతో అతలాకుతలమైన తమ కాలనీలను రక్షించినందుకు హైడ్రాను




కొనియాడారు. అంటే 5 సెంటీమీటర్ల వర్షం పడ్డా నీట మునిగిపోయే అమీర్‌పేట ప్రాంతం, ఇప్పుడు 15 సెంటీమీటర్ల భారీ వర్షానికి కూడా నీరు నిలవకుండా మారిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. భూగర్భ పైపులైన్లలో పేరుకున్న పూడికను హైడ్రా పూర్తిగా తొలగించడంతో సమస్య సర్వం సిద్ధించిందని తెలిపారు. అంబేద్కర్‌నగర్‌లో డ్రైనేజీ రోడ్లపై పారే సమస్య కూడా హైడ్రా జోక్యంతో పరిష్కారమైందని నివాసితులు పేర్కొన్నారు.

**- నాలా వెడల్పుకు 'హైడ్రా' యాక్షన్**

హైడ్రా వ్యవస్థ ప్రవేశపెట్టడంలో, సమస్య పరిష్కారంపై పర్యవేక్షణలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని ప్రజలు అభినందించారు. హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ పలు మార్లు పరిశీలించి చర్యలు తీసుకోవడం వల్లే ఈ ఫలితం సాధ్యమైందని వారు అభిప్రాయపడ్డారు. ఇదిలాఉంటే, ప్యాట్నీ నాలా విస్తరణతో ఏడెనిమిది పైకాలనీలకు వరద ముప్పు తొలగింది. పాయిగా కాలనీ, ప్యాట్నీ కాలనీ, విమాననగర్, బీహెచ్‌ఈఎల్ కాలనీ, ఇందిరమ్మనగర్ తదితర ప్రాంతాల ప్రజలు ర్యాలీగా వచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ప్యాట్నీ వద్ద 70 అడుగుల నాలా 15-18 అడుగులకు కుంచించుకుపోవడంతో దశాబ్దాల సమస్య తలెత్తిందని, హైడ్రా చర్యలతో మళ్లీ అసలు వెడల్పుకు విస్తరించడంతో సమస్య శాశ్వత పరిష్కారమైందని పేర్కొన్నారు. 30 ఏళ్లుగా వర్షం పడితే వాహనాలు, ఇళ్ల సామాన్లు మునిగిపోయి భారీ నష్టాలు వచ్చేవని నివాసితులు గుర్తు చేసుకున్నారు. ఫిర్యాదు చేసిన వెంటనే హైడ్రా స్పందించి పరిష్కారం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.



## ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పాల్గొన్న సీపీ సజ్జనార్

**వేద న్యూస్, హైదరాబాద్ :**

హైదరాబాద్ సిటీ పోలీసు బృందంతో కలిసి ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నట్లు వీ.సీ. సజ్జనార్ తెలిపారు. టీజీపీఏ (తెలంగాణ పోలీస్ అకాడమీ)లో జరిగిన ప్రాక్టీస్‌లో పాల్గొనడం ఎప్పుడూ ఉత్సాహాన్నిస్తుందని, మళ్లీ షూటింగ్ రేంజ్‌కు వెళ్లి బుల్స్‌ఐను హిట్ చేయడం థ్రిల్లింగ్‌గా అనిపించిందని ఆయన సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. సీపీ సజ్జనార్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా పోలీసు దళాల్లో ఆయుధ వినియోగ నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణలో నిరంతర సాధన ప్రాధాన్యతను మరొకసారి రుజువు చేసినట్లుగా పోలీసులు అభిప్రాయపడ్డారు.

## సత్యనారాయణ రావు దశదినకర్మలో పాల్గొన్న కేటీఆర్



- పుష్పాంజలి ఘటించి నివాళి

**వేద న్యూస్,హైదరాబాద్ :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి దివంగత తన్నీరు సత్యనారాయణ రావు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సత్యనారాయణ రావు సేవలు, విలువలు, క్రమశిక్షణ హరీష్ రావు ప్రజా సేవలో ప్రతిఫలిస్తున్నాయని కేటీఆర్ వ్యాఖ్యానించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమానికి పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



## ఓట్ చోర్..గద్దె చోడ్

- ఓట్ల దోపిడీపై రాహుల్ పిలుపు
- ఆంధ్రలో 17.65 లక్షల సంతకాలు: వైఎస్ షర్మిల

వేద న్యూస్, విజయవాడ :

ప్రధాని నరేంద్ర మోదీ ఓట్ల దోపిడీకి ప్రధాన కారకుడని కాంగ్రెస్ రాష్ట్రాధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించింది. దేశ ప్రజల హక్కులను కాపాడాల్సిన ఎన్నికల సంఘం మోదీ చేతిలో కీలుబొమ్మలా మారిందని విమర్శించింది. అవసరమైతే దొంగ ఓట్ల జోడింపు, లేని చోట ఓట్ల తొలగింపు ఇదే ఎన్నికల సంఘం పని అయిపోయిందని ఆమె మండిపడింది. రాహుల్ గాంధీ ఇచ్చిన "ఓట్ చోర్.. గద్దె చోడ్" నినాదంతో దేశవ్యాప్తంగా జరుగుతున్న సంతకాల సేకరణ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లో మిగతా 3వ పేజీలో..

## గెలుపెవరిదో సర్వేలు చెప్పలేకపోతున్నాయి..!

**వేద న్యూస్,హైదరాబాద్:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఏ పార్టీ గెలుస్తుందనే విషయంలో సర్వేలు కూడా స్పష్టత ఇవ్వలేకపోవడం ఆసక్తికర పరిణామమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారం చివరి దశలో ఉన్నప్పటికీ ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతున్నారనే దానిపై తీవ్ర గందరగోళం నెలకొన్నట్లు వ్యాఖ్యాని ంచారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రులు తమ హామీలను ప్రస్తావించకపోవడం ప్రశ్నార్థకమని పేర్కొన్నారు. "ఎన్నికల ముందు ఇచ్చిన గ్యారంటీలు ఎక్కడ? ప్రజల ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా ఉచిత బస్సు ప్రయాణం గురించి మాత్రమే చెప్పడం ఏమిటి? అన్ని సమస్యలకు అది ఒకే పరిష్కారమా?" అంటూ విమర్శించారు. సర్కారు పంపిణీ చేస్తున్న సన్నబియ్యంలో అధిక భాగస్వామ్యం కేంద్రానిదేనని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. "అంతలోనే సీఎం ఆ పథకాన్ని మిగతా 3వ పేజీలో..

## దయనీయంగా రిమ్స్ ఆసుపత్రి పరిస్థితి..!



- ఆందోళన వ్యక్తం చేసిన కవిత

**వేద న్యూస్, హైదరాబాద్ :**

అదిలాబాద్‌లోని రిమ్స్ (రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ఆస్పత్రి పరిస్థితులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. రిమ్స్‌ను సందర్శించి రోగులు, వైద్యులు, అధ్యాపకులు, మెడికల్ విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అనంతరం చేసిన పరిశీలనలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఆస్పత్రిలో మూల సదుపాయాల లోపం కొనసాగుతుండటం, రోగులకు సరైన వైద్య సేవలు అందడంలో ఆటంకాలు ఎదురవుతున్నాయంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సందర్శన సందర్భంగా కవిత పలువురు రోగులను పరామర్శించి, వారితో ఆరోగ్య సేవల లభ్యత, ఔషధాల అందుబాటు, మిగతా 3వ పేజీలో..

## బీజేపీ ఓబీసీ మోర్చా ఆత్మీయ సమ్మేళనం

- గౌడ్ సమాజ సబలీకరణ లక్ష్యంగా
- సంఘటిత శక్తిగా మారి రాజకీయాల్లో ముందుకు రావాలంటూ పిలుపు

**వేద న్యూస్, హైదరాబాద్ :**



హైదరాబాద్ మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో గౌడ్ సామా జిక ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. గౌడ్ సమాజానికి రాజకీయ, సామాజిక రంగాల్లో మరింత ప్రాతినిధ్యం కల్పించే ందుకు, సమాజాన్ని పార్టీతో అనుసంధానించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సమ్మేళనానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నాగం రాంచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్న వారికి ఉద్దేశించి మాట్లాడారు. గౌడ్ సమాజం శ్రమజీవి వర్గమని, రాష్ట్ర అభివృద్ధిలో మిగతా 3వ పేజీలో..

## ఆధునిక హంగులతో నల్గొండ రైల్వే స్టేషన్



**వేద న్యూస్, నల్గొండ ప్రతినిధి:**

అమృత్ భారత్ పథకంలో భాగంగా తెలంగాణలో ఆధునిక సౌకర్యాలతో పునరాభివృద్ధి జరుగుతున్న 40 రైల్వే స్టేషన్లలో నల్గొండ రైల్వే స్టేషన్ ఒకటిగా నిలుస్తోంది. ఈ మిగతా 3వ పేజీలో..

వేద న్యూస్

శుక్రవారం నవంబర్ 07, 2025

# పత్తి క్రయ విక్రయాలను పరిశీలించిన కలెక్టర్



**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పత్తి క్రయ విక్రయాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా గురువారం పరిశీలించారు. మార్కెట్ యార్డులో జరుగుతున్న పత్తి లావాదేవీలను, క్రయవిక్రయాలను ప్రత్యక్షంగా చూసిన అనంతరం మార్కెట్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో నేరుగా పత్తి ధర, మార్కెట్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఏనుమాముల మార్కెట్ యార్డ్‌లో పత్తి తడిసిందని ఫిర్యాదులు వచ్చిన దృష్ట్యా, రైతుల నుండి ట్రేడర్లు కొనుగోలు చేసిన తదుపరి పత్తి తడిసిందని, రైతులకు ఎలాంటి నష్టం జరగలేదని అన్నారు. రైతులకు నష్టం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, పత్తి గింజలు, బళ్ళు వర్షానికి తడవకుండా తగిన రక్షణ చర్యలు తీసు కోవాలని, తగినంత తార్పాలిన్లు (తాత్కాలిక కవర్లు) ఏర్పాటు చేయా లని కలెక్టర్ సూచించారు. మార్కెట్ యార్డ్ అధికారులు, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆమె స్పష్టం చేశారు. తేమ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయ కూడదని సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) అధికారులకు సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా కొనసాగించాలని, రైతులకు న్యాయమైన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వర్షాల కారణంగా తడిసిన పత్తి నాణ్యతను దృష్టిలో ఉంచుకొని రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్యక్షులు రవీందర్ రెడ్డి, మార్కెట్ అంజిత్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ విజయానికి కృషి చేయాలి

**– నూతి శ్రీకాంత్ గౌడ్ పిలుపు**



**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

జూబ్లీహిల్స్ లో ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపే బీసీల రాజకీయ భవిష్యత్తుకు మలుపు అవుతుందని తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆశా భావం వ్యక్తంచేశారు .గత కొద్ది రోజుల నుండి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో శ్రీకాంత్ గౌడ్ ఇంటింటి ప్రచారం కొనసాగిస్తున్నారు . గురువారం ఆయన వెదర్ న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ అన్ని బీసీ కులాలు నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని నవీన్ యాదవ్ విజయానికి కృషి చేయాలని కోరారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి ఓటర్లు మోసపోవద్దని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆదరించి భారీ మెజారిటీతో నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. 10 సంవత్సరాల పాలనలో భారత రాష్ట్ర సమితి నిరుద్యోగులను గాలికి వది లేసిందని, ఉప ఎన్నికలలో లబ్ధి పొం దేందుకు మొసలి కన్నీరు కారుస్తున్నారని, పది సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలోనికి రానివారు ఇప్పుడు ప్రజాక్షేత్రంలోకి వస్తున్నారని, ఓటర్లంతా వారిని నిలదీయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు లక్షలాదిమంది జీవితాలలో వెలుగులు నింపుతుంటే, అది చూసి ఓర్వలేక భారత రాష్ట్ర సమితి, బిజెపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ ఎజెండా అని ఆ దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

**పేదల ముఖంలో చిరునవ్వులు**

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం ఇవ్వడంతో వారి ముఖాలలో చిరునవ్వులు కనిపిస్తున్నాయని, కొన్నేళ్లుగా తెల్ల రేషన్ కార్డులు లేక ఇబ్బంది పడ్డ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డులు ఇవ్వడం, ప్రజలలో ఆనందాన్ని నింపిందని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రజలు అభివృద్ధికి ఓటు వేయాలని నూతి శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు.

# వందేమాతరం గీతం ప్రాధాన్యత కార్యక్రమం




**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

6నవంబర్ 2025 స్థానిక లాల్ బహదూర్ కళాశాల ఎన్సిసి ఆర్మీ పదవ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో వందేమాతరం గీతం ప్రాధాన్యతను ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ఉద్యమాన్ని ఉవ్వెత్తిన ప్రజల్లో సంఘటితపరిచి నా గీతము వ్రాయబడి 150 సంవత్సరాల సందర్భంగా కళాశాలలో వందేమాతర గీతం జాతీయోద్యమంలో వందేమాతరం నినాదం స్వాతంత్రం రావడానికి బ్రిటిష్ వాళ్ళను దేశం నుంచి వెళ్లగొట్టడానికి ఒక అను మిస్సైల్స్ లాగా భారతీయులను సంఘటితం చేసిన వందేమాతర గీతం ప్రాముఖ్యతను తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు తెలిపారు. కళాశాల పరిపాలన భవనం నుండి ములుగు రోడ్డు జంక్షన్ వరకు వందే మాతరం ప్రాధా న్యత ప్రజల్లో విస్తృతంగా నేడు శుక్రవారం దేశవ్యాప్తంగా వందే మాతరం ఆలాపన చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని అన్ని వర్గాలు భారతీయ సమాజం మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ సదానందం, మోహన్ సీనియర్ అండ్ ఆఫీసర్, భాగ్యలక్ష్మి జూనియర్ అండ్ ఆఫీసర్, ఆసియా, సాహిత్య, శివ ప్రసాద్, హర్షిత్ నంద, లక్ష్మీ ప్రసాద్, సిరివెన్నెల, రవళి, రశ్మిత ,మనుష, హరిలోకేష్, కౌశిక్ సమీర్, శ్రీకాంత్, అనూష, వికాస్, శిరీష ,మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

# బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా



**–గంధసిరి బిక్షపతి**

**వేద న్యూస్, కమలాపూర్ :**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన గంధసిరి బిక్షపతి ముదిరాజ్ నీ బీసీ యువజన సంఘం కమలాపూర్ మండల అధ్యక్షునిగా నియమించారు. ఈ నియామకానికి సంబంధించిన నియామక పత్రాన్ని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గంధసిరి బిక్షపతి కి అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా బీసీ కుల సంఘాల ఐక్యతకు సంబంధించిన సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం, చేసిన సేవలను గుర్తించి తనను బీసీ యువజన సంఘం మండల అధ్యక్షునిగా నియమించినందుకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ బొనగాని యాదగిరి గౌడ్, బీసీ యువజన సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు గొట్టే మహేందర్ లకు ఈ సందర్భంగా గంధసిరి బిక్షపతి కృతజ్ఞతలు తెలిపారు. బీసీ కులాలను ఐక్యంగా నిలపడంలో, బీసీ కులాల సంక్షేమానికి పాటుపడడంలో తాను మరింత చురుకుగా పనిచేస్తానని బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తానని బిక్షపతి అన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ దే గెలుపు

**-మండల కాంగ్రెస్ నేతల ప్రచారం**



**వేద న్యూస్, ఎల్కతుర్తి:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం ఖాయమని ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. గురువారం సదరు పార్టీ లీడర్లు యూసుఫ్ గూడ డివిజన్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి గడపగడపకు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్లను ఓటు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ప్రజలను కోరారు. ప్రచారంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, యూత్ కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను దగా చేసే పార్టీలకు భవిష్యత్తు లేదు

**– డాక్టర్ సంగని మల్లేశ్వర్**



**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం బీసీ జేఏసీ చేస్తున్న ఆందోళనలో భాగంగా పూలే ఆశయ సాధన సమితి (పాస్) ఆధ్వర్యంలో కేయూ దూర విద్యా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల, బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి మాట్లాడారు. రిజర్వేషన్ల అమలుకు బీజేపీ పెద్దన్న పాత్ర పోషించి, తొమ్మిదోవ షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్ లో చట్టభద్దత కల్పించాలని డిమాండ్ చేసారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసే పార్టీలకు భవిష్యత్తులో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అనంతరం నల్ల బ్యాడ్జీలు దరించి పూలే ప్రాంగణంలో మౌన దీక్ష చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల కమిటీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణ, బీసీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్, ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ డాక్టర్ కె. వీరస్వామి, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, పాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, కుర్మా మాజీ అధ్యక్షులు డాక్టర్ తాళ్లపల్లి నరేష్, పాస్ నాయకులు శ్రీరామ్ వీరయ్య, బోళ్ల వీరప్రతాప్, బేరే కేదారి, గుడిశాల సుదర్శన్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ చాగంటి శ్రీనివాస్, డాక్టర్ వంగల సుధాకర్, విద్యార్థి, తదితర సామాజిక ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్




**వేద న్యూస్, వరంగల్ :**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ శ్రీకాంత్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేసే అభ్యర్థినే గెలిపించండి

**– జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి**



**వేద న్యూస్, జమ్మికుంట :**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రజలకు సేవ చేసే అభ్యర్థినే ప్రజలు అధిక మెజారిటీతో గెలిపించాలని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి పిలుపునిచ్చారు. గురువారం నియోజకవర్గంలోని రహేమత్ నగర్ డివిజన్ లో వాసు వడ్లూరి మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవలో నిరంతరం పనిచేసే అభ్యర్థినే ప్రజలు అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని చెప్పారు. పార్టీలతో సంబంధం లేకుండా బాధ్యత గల అభ్యర్థిని మాత్రమే ఎన్నుకోవాలని నియోజ కవర్గ ప్రజలను కోరారు.

# దయనీయంగా రిమ్స్ ఆసుపత్రి పరిస్థితి..!




ఆహార నాణ్యత, శానిటేషన్ పరిస్థితులపై మాట్లాడారు. ఆస్పత్రి పరిశుభ్రత పరంగా సరైన చర్యలు జరగకపోవడం, టాయిలెట్స్, వార్డులు పాడైపోవడం, బెడ్‌షీట్లు, శుభ్రత సామగ్రి కొరత కారణంగా రోగులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఐసీయూ, అత్యవసర విభాగాల్లో సిబ్బంది తగినంతగా లేక పని భారం పెరిగిందని వైద్యులు తమ సమస్యలను ఆమెకు వివరించినట్లు తెలిపింది. అదిలాబాద్ జిల్లాలో గుండెపోటు, హృదయ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని రిమ్స్‌లో రెసిడెంట్ కార్డియాలజిస్ట్‌ను తక్షణమే నియమించాలని కవిత డిమాండ్ చేశారు. స్పెషలిస్ట్ వైద్యుల కొరత వల్ల కీలక సందర్భాల్లో చికిత్స ఆలస్యమవుతోందని, ఇది పల్లె, గిరిజన ప్రాంతాలకు పెద్ద ప్రమాదమని వ్యాఖ్యానించారు. రిమ్స్ వంటి ప్రధాన ప్రభుత్వ వైద్య సంస్థలో మెరుగైన పరికరాలు, నిపుణులైన వైద్య సిబ్బంది, సకాలంలో చికిత్స అందుబాటులో ఉండాలని ఆమె హితవు పలికారు. ప్రతి పౌరునికి నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వం యొక్క రాజ్యాంగబద్ధ బాధ్యత అని కవిత గుర్తుచేశారు. సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి, శానిటేషన్, డాక్టర్ల నియామకం, టెక్నికల్ సిబ్బంది పెంపు, పరికరాల అప్‌గ్రేడేషన్ వంటి అంశాలను అత్యవసర ప్రాధాన్యంతో చేపట్టాలని ఆమె కోరారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అంశంలో నిర్లక్ష్యం అసహ్యం అని, సమర్థవంతమైన ఆరోగ్య వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# గెలుపెవరిదో సర్వేలు చెప్పలేకపోతున్నాయి..!

ఆపేస్తామని చెప్పడం ఎలా? ప్రజలను గందరగోళానికి గురిచేయడం సరైంది కాదు" అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెనుకబాటుకు గతంలో పాలించిన బీఆర్ఎస్ కూడా సమాన బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి అభిప్రాయపడ్డారు. "గ్రామాల్లో కనీసం ఉండే అభివృద్ధి కూడా ఇక్కడ కనిపించదు. జీహెచ్ఎంసీ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉంది. వీధి దీపాలు పెట్టేందుకు కూడా నిధుల్లేని పరిస్థితి" అని విమర్శించారు. గత ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడో స్థానానికే పరిమితమైందని గుర్తుచేశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కాంగ్రెస్‌పై వ్యతిరేకత, బీఆర్ఎస్‌పై నమ్మకం లేకపోవడం వల్ల జూబ్లీహిల్స్ ఓటర్లు ఎవరికి ఓటు వేయాలో ఇంకా నిర్ణయించుకోలేకపోతున్నారని కిషన్ రెడ్డి విశ్లేషించారు. ఈ అస్పష్టత, గందరగోళమే సర్వేల్లో కూడా ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించారు.

# ఓట్ చోర్..గద్దె చోడ్

భారీగా విజయవంతమైందని షర్మిల తెలిపింది. రాష్ట్రంలోని 26 జిల్లాలు, 175 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు ఓట్ల చోరీ విషయాన్ని సవివరంగా వివరించారని పేర్కొంది. దొంగ ఓట్ల సహాయంతో మోదీ అధికారంలోకి వచ్చారని నమ్మి 17.65 లక్షల మంది ప్రజలు సంతకాలు చేసినట్లు షర్మిల వెల్లడించింది. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో సేకరించిన సంతకాలతో నిండిన ట్రక్కును జెండా ఊపి ఢిల్లీకి పంపినట్లు ఆమె తెలిపింది.

## బీజేపీ ఓబీసీ మోర్చా ఆత్మీయ సమ్మేళనం

ఈ వర్గం పాత్ర విశేషమని పేర్కొన్నారు. నాయకులు మాట్లాడుతూ, గౌడ్ సమాజ అభివృద్ధికి బీజేపీ కృతనిశ్చయంతో పనిచేస్తుందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వర్గానికి ప్రత్యేక పథకాలతో శ్రేయస్సు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు సమాజ ప్రముఖులు గౌడ్ వర్గానికి ప్రభుత్వ, రాజకీయ వ్యవస్థల్లో తగిన ప్రాధాన్యం దక్కాలని అభిప్రాయపడ్డారు. ఓటు హక్కును వినియోగించే సమయంలో సంక్షేమం, అభివృద్ధి, విద్యావకాశాలు, ఉపాధి సృష్టి వంటి అంశాలను ప్రాధాన్యంగా చూడాలని సూచించారు. సమ్మేళనం ముగింపు సందర్భంగా సమాజాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యతతో ముందుకు సాగితేనే శక్తివంతమైన నాయకత్వాన్ని తయారు చేయగలమని పార్టీ నేతలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎల్.డి. రావు, అదిలాబాద్ ఎమ్మెల్యే మరియు శాసనసభాపక్ష ఉపనేత పాయల్ శంకర్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.వి.జీ, మాజీ ఎంపీ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సయ్య గూడ, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి. ఆనందగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక హంగులతో నల్గొండ రైల్వే స్టేషన్

ప్రాజెక్టు పురోగతిని గురించి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సోషల్ మీడియాలో వివరించారు. సుమారు రూ.17 కోట్ల వ్యయంతో పునర్నిర్మాణం జరుగుతున్న నల్గొండ రైల్వే స్టేషన్‌లో 80 శాతం పనులు పూర్తయ్యాయి. స్టేషన్‌ను ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. పునరాభివృద్ధి పనుల్లో విస్తృతంగా అప్‌గ్రేడ్‌లు చేపడుతున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల రద్దీ, భద్రత, సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ప్లాట్‌ఫారంల విస్తరణ, ఆధునిక వేటింగ్ హాల్స్, డిజిటల్ డిస్‌ప్లేలు, లిఫ్టులు, ర్యాంపులు, పార్కింగ్ సదుపాయాల మెరుగుదల, పచ్చదనం పెంపుదల వంటి పనులు జరుగుతున్నట్లు సమాచారం. పనులు పూర్తయ్యాక నల్గొండ రైల్వే స్టేషన్ ప్రయాణికులకు ప్రపంచ స్థాయి అనుభవం అందించేలా రూపుదిద్దుకోనుందని కిషన్ రెడ్డి తెలిపారు.

# ఎవడబ్బా జాగీరు కాదు

- పాలకులు ప్రజల డబ్బుకు కాపలాదారు మాత్రమే ఓనర్లు కాదు
- ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా సంక్షేమ పథకాలు అందరికీ అందాల్సిందే
- రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తమకు నచ్చిన మంచి నాయకున్ని ఎన్నుకోవాలి
- పార్టీలో కొత్త చేరికల సందర్భంగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యలు

**వేద న్యూస్, కమలాపూర్ :**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారుగా 150 మంది హుజురాబాద్ మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత మేడ్చల్ మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. భారతీయ జనతా పార్టీలో చేరిన వారందరికీ ఈటెల రాజేందర్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో లేకపోయినప్పటికీ భవిష్యత్తు అంతా బిజెపి తోనే ఉందని నమ్మి ఇంత పెద్ద ఎత్తున బిజెపి పార్టీలో చేరినందుకు వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానని, ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రజలకు సంబంధించిన డబ్బుకు వారు కాపలాదారులు మాత్రమేనని ఎవరు ఓనర్లు కాదని ప్రజల డబ్బుకు ప్రజలే ఓనర్లని అన్నారు. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా ప్రజలకు సంక్షేమ పథకాలు ఆపే హక్కు ఎవరికీ లేదని, అర్హులైన వారికి కులం చూసో, మతం చూసో, పార్టీ చూసో అనర్హులుగా ప్రకటించే అధికారం ఎవరికి లేదని, ఎవరు ఏ పార్టీలో ఉన్న ఏ మతానికి చెందిన వారైనా వారు నిజంగా అర్హులు అయితే సంక్షేమ పథకాలు అందుతాయని అలా అందకుండా ఆపే హక్కు ఎవరికీ లేదని అన్నారు. గత ప్రభుత్వం కక్షపూరితంగా తమ పార్టీకి చెందిన వారికే ప్రాధాన్యత ఇచ్చి మిగిలిన పార్టీలకు చెందిన వారిని దూరం పెట్టి ఇలాంటి కొన్ని దుశ్చర్యలకు పాల్పడిందని, అందు కే ఇప్పుడు దాని ఫలితం అను భవిస్తున్నారని విమ ర్శించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియో గించు కోవాలని తమకు నచ్చిన మెచ్చిన మంచి చేసే నాయకుడిని ఎన్ను కోవాలని తద్వారా ప్రజలకు సంబంధించిన సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించుకునే అవకాశం స్థానిక నాయకత్వం ద్వారా లభిస్తుందని ఇది ప్రజలందరూ ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రతి ఊరు ప్రతి వాడ ప్రతి గడప తానే స్వయంగా వచ్చి ప్రజలందరినీ ఓటు అడుగుతానని మరొకసారి స్పష్టం చేశారు. తాను ప్రస్తుతం ఇక్కడి ఎమ్మెల్యేని కాకపోయినప్పటికీ ప్రజలకు ఏ అవసరం ఉన్న తనను సంప్రదించాలని, ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం తనకు సంబంధించిన కొందరు సిబ్బందిని హుజురాబాద్ నియోజకవర్గంలోనే అందుబాటులో ఉంచానని ప్రజలు తమకు ఏ సమస్యలు ఉన్న వారి ద్వారా పరిష్కరించుకోవచ్చని, వారి ద్వారా పరిష్కారం కాని సమస్యలను తాను దగ్గరుండి మరి పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు పొరపాటు జరిగిందని వారికి వారే చర్చించుకుని బాధపడుతున్నారని, ఇక ఆ విషయం ప్రజలు మరిచిపోయి బాధపడకుండా గతాన్ని తలుచుకోకుండా రాబోయే స్థానిక ఎన్నికల్లో తమ తరఫున నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించి ప్రజల సమస్యలను పరిష్కరించే నిత్యం అందుబాటులో ఉండే నాయకున్ని ఎన్నుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఎంపీ ఈటెల రాజేందర్ సూచించారు.



# పంచాయతీరాజ్ శాఖ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల:**

పంచాయతీ రాజ్ (పీఆర్) ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో విద్యా శాఖ, పంచాయతీ, అంగన్వాడీ, ఆరోగ్య శాఖ భవనాలు, ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద జిల్లాలో మొదలు పెట్టిన పనులపై వివిధ శాఖల, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలో 49 అంగన్వాడీ కేంద్రాలకు భవనాలు మంజూరు కాగా, పలు భవనాలు పూర్తి కాగా, మిగతావి వివిధ దశల్లో ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయా పనులను పూర్తి చేసి, పిల్లలను ఆకట్టుకునే రంగులు వేయాలని, నీటి వసతి మిషన్ భగీరథద్వారా కల్పించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ భవనాల పనులను వేగంగా పూర్తి చేసి వినియో గంలోకి తీసు కురావాలని సూచించారు. భవిత కేంద్రాల భవనాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, గడువు పెట్టి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని 13 కేజీబీవీ ల్లో మంజూరు అయిన అదనపు తరగతి గదులు, మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని, విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చేయాలని సూచించారు. ఎంపీ ల్యాడ్స్ కింద జిల్లాకు మంజూరు అయిన పనులను వెంటనే మొదలు పెట్టి 15 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. పీ హెచ్ సీ లు, సబ్ సెంటర్ల పనులను పూర్తి చేసి, వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించాలని సూచించారు. ఇంకా మొదలు పెట్టని పనులకు వెంటనే టెండర్లు చేయాలని, గడువులోగా పూర్తి చేయించి, ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, పనులను పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, డీఈఓ వినోద్ కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత, జీ సీ డీ ఓ పద్మజ, డీ పీ ఓ షర్ఫుద్దీన్, డీ డ బ్ల్యూ ఓ లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి అధికారులను ఉద్యోగం నుండి రిమూవ్ చేయాలి..!

**వేద న్యూస్,కరీంనగర్:**

ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన 4.50 కోట్ల అవినీతి కుంభకోణంపై ఎలాంటి చర్యలు తీసుకోనందున, అవినీతి అధికారులైన డాక్టర్ కృష్ణప్రసాద్, డాక్టర్ నవీన అదే స్థానంలో కొనసాగించడంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డీజీపీ, ప్రిన్సిపాల్ సెక్రటరీ హెరింశాఖ, హెల్త్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెక్రటరీ, తెలంగాణ స్టేట్ విజిలెన్స్ కమిషన్, కరీంనగర్ జిల్లా కలెక్టర్, సీపీ, డైరెక్టర్ జనరల్ యాంటీ కరప్షన్ బ్యూరోకు లీగల్ నోటీస్ పంపించినట్లు అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా ఏఐఎఫ్ బి కార్యాలయంలో అల్ ఇండియా యూత్ లింగ రాష్ట్ర కన్వీనర్ రావుల ఆదిత్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె. బద్రినేత, ప్రశాంత్, సుధామ్ తో కలిసి బండారి శేఖర్ మాట్లాడుతూ కరీంనగర్ జనరల్ హాస్పిటల్ లో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు చెందిన రూ.4,50,00,000దుర్వినియోగం చేయడం వంటి కుంభకోణంలో పాల్గొన్న డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ అజయ్ ప్రసాద్, డాక్టర్ నవీన, డాక్టర్ మొహమ్మద్ అలీమ్, డాక్టర్ రత్నమాల, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ జ్యోతిల పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అప్పటి విచారణ అధికారి డాక్టర్ కె. లలితా దేవి కరీంనగర్లోని అప్పటి డీఎంహెచ్ వో యొక్క విచారణ నివేదిక కాపీ జిల్లా కలెక్టర్ కి ఇచ్చి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న అధికారులపై చట్టపరమైన మరియు క్రమశిక్షణా చర్యలు తీసుకోలేదన్నారు. అందుకే బండారి శేఖర్ ఒక బాధ్యత కలిగిన పౌరుడిగ వీరిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు అని లీగల్ నోటీసు పంపించడం జరిగిందన్నారు అవినీతి అధికారులు ఎటువంటి బిల్లులు సమర్పించకుండా ఒకరితో ఒకరు కుమ్మక్కయి గొలుసు చర్యలో పాల్గొన్నారని తేలింది. 2021 నుండి 2024 వరకు కరీంనగర్ జిల్లా జనరల్ హాస్పిటల్లోని అప్పటి సూపరింటెండెంట్ మరియు ఇతర వైద్యులు హాస్పిటల్ డెవలప్ మెంట్ సొసైటీ హెచ్ డి ఎస్. నిధులు, కాయకల్ప్, టీ వి వి పి , టి ఎస్ ఎం ఎస్ ఐ డి సి. ఆసుపత్రి నిర్వహణ కోసం డీజిల్ పెట్రోల్ ఖర్చులు వంటి అనేక విభాగాల కింద 4.50 కోట్లు పెద్ద ఎత్తున దుర్వినియోగం చేశారని తెలిపారు. అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డ డాక్టర్ కృష్ణ ప్రసా డాక్టర్ కృష్ణ ప్రసాద్ (అప్పటి సూపరిం టెండెంట్, జిల్లా జనరల్ హాస్పిటల్, కరీంనగర్ ఇప్పుడు సూపరింటెండెంట్, టీవీవీపీ కరీంనగర్ డాక్టర్ నవీన ప్రస్తుతం ఆర్ఎంవో, జిల్లా ప్రధాన కార్యాలయ ఆసుపత్రి, డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ మొహమ్మద్ అలీమ్, డాక్టర్ రత్నమాల, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ జ్యోతిలతో పాటు బి ఎన్ ఎస్ చట్టం సెక్షన్ 316, 317, 318 మరియు అవినీతి నిరోధక చట్టం యొక్క యు/జెడ్ సెక్షన్ 13(1)(సి) (డి) నిబంధనల కింద ప్రాసిక్యూట్ చేయబడతారు. పబ్లిక్ సర్వెంట్స్ ఎంక్వైరీ యాక్ట్, 1950 కింద వారి ఆస్తుల అసమానతపై విచారణ మరియు దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా ఈ లీగల్ నోటీస్కు మా అడ్వకేట్ కి సమాధానం ఇవ్వని యెడల న్యాయస్థానంలో చట్టపరంగా పోరాడతానని తెలిపారు.



వేద న్యూస్

శుక్రవారం నవంబర్ 07, 2025

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ



**వేద న్యూస్, అల్లాదుర్గ్ :**

మెదక్ జిల్లా అల్లాదుర్గ్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటిన జిల్లా ఎస్పీ , అనంతరం సిబ్బంది పరేడ్‌ను తనిఖీ చేశారు. సిబ్బందికి అందించిన కిట్ బాక్స్‌లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించు కోవాలని సూచించారు. కిట్ ఆర్టికల్స్ నిర్వహణలో పరిశుభ్రత, శ్రద్ధ కనబరిచిన కానిస్టేబుల్ జితేందర్ కు జిల్లా ఎస్పీ రివర్డ్ మంజూరు చేశారు. తదుపరి స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, మరియు స్టేషన్ రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న /కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరగాలని, స్టేషన్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఎస్.హెచ్.ఓ. శంకర్ సూచించారు. విలేజ్ పోలీస్ అధికారులకు తాము కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన ఉండాలని, గ్రామ పెద్దలతో, యువతతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. స్టేషన్ పరిధిలో గల కేడి, సస్పెక్ట్, రౌడీలను తరచూ చెక్ చేసి ఆన్లైన్‌లో నమోదు చేయాలని, అనుమానితులను పాపిలోన్ డివైస్ ద్వారా చెక్ చేయాలని ఆదేశించారు. ఆస్తి సంబంధిత నేరాలు జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్స్‌గా గుర్తించి నిఘా కట్టుదిట్టం చేయాలని, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలని సూచించారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1-5 పెండింగ్ లేకుండా చూసుకోవాలని, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి లాంగ్ పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సైబర్ నేరాల నివారణకు స్కూల్స్, కళాశాలలు, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి రోజు 2 గంటల పాటు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, అనుమానాస్పద వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్‌ను తనిఖీ చేయాలని, డయల్-100 కాల్స్‌కు త్వరితగతిన స్పందించాలని ఆదేశించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విధి నిర్వాహణలో అంకితభావంతో పని చేయాలని, ఎవరికైతే ఏ విధులు కేటాయించ బడతాయో వాటిని సమయానికి పూర్తి చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయి అని హెచ్చరించారు. సిబ్బంది యొక్క పిల్లల చదువులను అడిగి తెలుసు కున్నారు. విధుల పరంగా లేదా వ్యక్తి గతంగా ఎలాంటి సమస్య ఉన్నా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పి, ప్రసన్న కుమార్ మరియు అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి, మరియు ఎస్బి ఇన్స్పెక్టర్ ఎస్ సందీప్ రెడ్డి మరియు సిబ్బంది ఉన్నారు.

# పిచ్చి చెట్లను తొలగించాలి

**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నుండి వేములవాడ నుంచి లక్ష్మీపురం,అయ్యోరుపల్లి నుంచి రామన్నపేట, రత్నంపేటకు వెళ్లే రహదారి మధ్యలో రోడ్డుకు ఇరువైపులా ఇష్టానుసారంగా పనికిరాని తుమ్మ చెట్లు, పిచ్చి చెట్లు రోడ్డుకు అనుకొని ఉండడంవల్ల ఇటువైపుగా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు, ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయని సిపిఎం పార్టీ కన్వీనర్, గురుజాల శ్రీధర్ డిమాండ్ చేశారు. రాత్రి సమయంలో అయితే పెద్ద వాహనాలు వస్తే ద్విచక్ర వాహనదారులకు వెళ్లే పరిస్థితి లేకుండా ప్రమాదాలకు నిలయంగా మారే పరిస్థితిలు ఇక్కడ దాపురించినాయన్నారు.



జిల్లా రోడ్ల భవనాల శాఖ అధికార యంత్రాంగం రోడ్డుకు ఇరువైపులాఉన్న పనికిరాని చెట్లను తొలగించి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ప్రభుత్వ అధికార యంత్రంగానికి, రోడ్ల భవనాల శాఖ అధికారి యంత్రాంగానికి పత్రికా ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్, గురుజాల శ్రీధర్,విజ్ఞప్తి చేశారు.

# రాజకీయ లబ్ది కోసం రైతులను వాడుకోవద్దు

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**



**వేద న్యూస్, శాయంపేట:**

బీఆర్ఎస్ పార్టీలో వర్గపోరులో ముందు ఉండాలని ఉద్దేశంతోనే ఎమ్మెల్సీ మధుసూదనాచారి ప్రజా ప్రభుత్వంపై అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి వారు మాట్లాడుతూ అకాల వర్షాలకు ముంపు బాధితులను సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించింది వారికి కనబడలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఏనాడైనా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించారా ,బాధితులను మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యక్షంగా పరామర్శించిన దాఖలాలు ఉన్నాయా, ఏకకాలంలో పెద్ద మొత్తంలో రైతులకు లక్షలలో రుణమాఫీ చేసిన పరిస్థితి ఉందా వీటికి ఎమ్మెల్సీ మధుసూదనాచారి సమాధానం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధికోసం రైతులను వాడుకోవద్దని సూచించారు. వ్యవసాయ అధికారులు సర్వే చేస్తున్నారని నష్టపోయిన ప్రతి రైతు కు ఎకరానికి నష్టపరిహారం అందిస్తామని రైతులు ఆందోళన చెంద వద్దని విజ్ఞప్తి చేశారు. 2018 ఎన్నికలలో భూపాలపల్లిలో ప్రజా నిర్ణయంలో మూడో స్థానానికి పడిపోయిన మధుసూదనాచారి ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి కౌంట్ డౌన్ ఎప్పుడో స్టార్ట్ అయిందని అతి తక్కువ సమయంలో ఆ పార్టీ కనుమరుగు అవుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ రుణమాఫీ, బోనస్ ఇస్తున్నది కనపడకపోవడం విడ్డూరమన్నారు. స్వలాభం కోసం విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారపల్లి రవీందర్, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, ఆకుతోట సమ్మిరెడ్డి, బాసని రవి, మారపల్లి వరదరాజు, మార్కండేయ ,వడ్డేపల్లి శ్రీనివాస్, వలపదాసు రాము, వీరన్న, చిరంజీవి, తక్కల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర వైన్స్‌ను తొలగించాలి

**- భావండ్ల పల్లి యుగంధర్**

**వేద న్యూస్,తిమ్మాపూర్:**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రము లో జాతీయ రహదారికి అనుకుని ఉన్న వైన్స్ ను తోలగించాలని జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరిడెంట్ కీ వినతి పత్రం గురువారం అందజేశారు.అనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావ ండ్లపల్లి యుగేందర్ మాట్లాడుతూ తిమ్మాపూర్ మండల పరిధిలోని విఘ్నేశ్వర వైన్స్ జాతీయ రహదారి అనుకోని నిబంధనలకు విరుద్ధంగా సాగుతోందని అందువల్ల మద్యం ప్రియులు ఫుటుగా తాగి పలుమార్లు రోడ్ క్రాస్ చెస్తున్నప్పుడు యాక్సిడెంట్స్ జరిగి మృత్యు వాతపడ్డారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలు బేఖాతారు చేస్తూ 100 ఫీట్ల రోడ్డుకు అనుకొని వైన్ షాప్ నడిపిస్తున్న పట్టించుకునే నాధుడు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ ఎమ్ఆర్పి కంటే అధీక ధరలకు బెల్ట్ షాపులకు విక్రయిస్తున్నారన్నారు నిబంధనలకు విరుద్ధంగా జాతీయ రహదారిని అనుకుని నిర్వహిస్తున్నందువల్ల రోడ్డుపై వెళ్లేటువంటి వాహనదారులు వాహనాలు ఆపుకొని మద్యం సేవించడం జరుగుతుందని జరిగి ప్రజల ప్రాణాలు పోతున్నాయని, మద్యం ఎక్కువ సేవించిన మద్యం ప్రియులు రోడ్డుపైకి వచ్చి నానా బీభత్సం సృష్టిస్తున్నారని దీని వల్ల రోడ్డుపై వెళ్లే మహిళలు కూడా ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే విఘ్నేశ్వర వైన్స్ ను రోడ్డుపై నుండి తోలగించాలని యుగేందర్ డిమాండ్ చేశారు. ఈ వినతి పత్ర సమర్పణలో బాబు, దగ్గుపాటి సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

**వేద న్యూస్, వరంగల్:**



**- మేయర్ గుండు సుధారాణి**

జేఎన్ఎస్ స్టేడియంలో బల్దియా చేపట్టిన పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం జే ఎన్ ఎస్ స్టేడియం తో పాటు 49 వ డివిజన్ లలో వరద ప్రభావం తో దెబ్బతిన్న ప్రాంతాలలో మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జేఎన్ఎస్ స్టేడియంలో సందర్శించిన తరుణం లో మేయర్ మాట్లాడుతూ బల్దియా తరపున స్టేడియం లో ఫ్లోరింగ్ లైటింగ్ గ్రావెల్ పనులను పూర్తి చేయాలని ఆర్మీ అగ్నివీర్ ర్యాలీనీ దృష్టి లో ఉంచుకొని పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని సిఎంహెచ్ఓ ను ఆదేశించారు. బల్దియా పరిధి 49వ డివిజన్ లోని ప్రగతి నగర్ రామకృష్ణ కాలనీ తార గార్డెన్ ప్రాంతాలు ముంపుకు గురికాకుండా చర్యలు చేపట్టాలని డివిజన్ లో శాశ్వత ప్రతిపాదికన భవిష్యత్తులో మంపునకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఇందుకోసం నాలాలను నిర్మించడం , ఎప్పటికపుడు డ్రైన్ లలో చెత్త లేకుండా (డిసిల్టింగ్) తొలగించడం ర్యాంప్ లను తొలగించడంతో పాటు వరద ప్రభావానికి దెబ్బతిన్న అంతర్గత రోడ్ల కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని వరద ముంపు శాశ్వత పరిష్కారానికి అధికారులు ప్రణాళికలు తయారు చేయాలని ఈ సందర్భంగా మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మానస రాంప్రసాద్, సిఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డివైఎస్ఓ అశోక్, ఆర్మీ మేజర్ గురుదయాల్ సింగ్, ఈఈలు రవి కుమార్, మాధవి, లత, డిఈ లు రాజ్ కుమార్, కార్తీక్ రెడ్డి, రాగి శ్రీకాంత్, సారంగం, సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ఏఈ లు విజయ లక్ష్మీ,హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

**- జిల్లాలో 70 శాతం మార్క్ ఔట్ పూర్తి**

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వేద న్యూస్, తంగళ్ళపల్లి:**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. తంగళ్ళపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో హౌసింగ్ శాఖ నిర్మించిన మోడల్ హౌస్, మండేపల్లి, చింతలపల్లి, రాళ్లపేటలో మొత్తం 11 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాగా గృహ ప్రవేశాలు గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, కే కే మహేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మిగతా లబ్దిదారులు అందరూ ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు అందుబాటులో ఉండి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా సహకరించాలని ఆదేశించారు. అందుబాటులోకి తీసుకురావాలి తంగళ్ళపల్లి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న తహసీల్ కార్యాలయ భవనాన్ని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అలాగే రాళ్ళపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సందర్శించారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారు? విద్యార్థులకు అందిస్తున్న బోధన, మౌలిక సదుపాయాల తీరుపై ఆమె ఆరా తీశారు.కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింగ్, హౌసింగ్ పీడీ శంకర్, మండల ప్రత్యేక అధికారి, డీపీఓ శర్ఫుద్దీన్, తహసిల్దార్ జయంత్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సైదులు జన్మదిన వేడుకలు

**వేద న్యూస్,సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి:**

జిల్లా కేంద్రంలో నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు ఎలగపల్లి సైదులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితులు కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిదంగా బంధుమిత్రులు,నాయి బ్రాహ్మణ సోదరులు అయనకు వట్స్ అప్, పేస్‌బుక్‌ల ద్వారా శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో దామెర్ల దేవయ్య, తిరుమలేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073

# ప్రభుత్వ జూనియర్ కాలేజీ లెక్చరర్ల పంచాయితీ!



- విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న టీచర్
- ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి
- సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం

**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గత పది రోజుల నుంచి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం ఆరోపించారు. ఈ విషయమై ఆయన గురువారం కాలేజీని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ల మధ్య విభేదాలు ఏర్పడి ఆ విభేదాలు కాస్త విద్యార్థులపై చూపించడం చాలా ఆశ్చర్యానికి గురిచేస్తున్నదని పేర్కొన్నారు. ఎంపీసీ లెక్చరరైన కవిత విద్యార్థుల పట్ల దురుసుగా వ్యవహరిస్తూ విద్యార్థులపై నానా రకాల మాటలతో ఇబ్బందులు పెడుతున్నారని, పరీక్ష ఫీజుడేట్ వచ్చినప్పటికీ విద్యార్థులు ఫీజు చెల్లిస్తామని వెళ్తే.. 'నేను ఫీజు తీసుకోను, మీరు ఎవరికి చెప్తారో చెప్పండి.. నేను మీ అంతు చూస్తా..” అని విద్యార్థులను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఒక పక్క ప్రభుత్వ పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థుల సంఖ్యలను పెంచడానికి సర్కారు చూస్తూ ఉంటే.. మరో పక్క లెక్చరర్లు వారి మధ్య విభేదాలతో అవి పిల్లల మీద చూపిస్తున్నారని విమర్శించారు. ఈ విషయమై ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లి ప్రశ్నించగా, ప్రశ్నించిన తమపైన కొంతమంది రాజకీయ నాయకుల పేర్లు చెప్పుతూ ఫోన్లో ఫోటోలు వీడియోలు తీస్తూ.. ఇష్టమొచ్చినట్టు వ్యవహరించారని ఆరోపించారు. వార్త వివరాలు తీసుకుందామని వచ్చిన విలేకరులపైనా ఇష్టానుసారంగా వ్యవహరించినట్టు ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ఈ విషయంపై ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడితే.. 'ఆ మేడంకు ఇప్పటికి చాలా సార్లు చెప్పాము కానీ ఆమె మారట్లేదు' అని వారు అన్నారని తెలియజేశారు. దీనిపై ఎవరికి చెప్పాలో తెలియక జమ్మికుంట టౌన్ పోలీస్ స్టేషన్ కి విద్యార్థులతో కలిసి సీఐ..దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని సాయిరాం పేర్కొన్నారు. దీనిపై వెంటనే కలెక్టర్ స్పందించి కవిత టీచర్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్, ఏబీవీపీ టౌన్ ప్రెసిడెంట్ పలిక నిరూప్ ,ఆరిఫ్, శేషాంక్,అఫ్రిది, శివ, కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వప్నించిన దేహాలు ధ్వంసమవుతున్న వేళా...!?



**-దామెర రాజేందర్ (దారా)**
**సీనియర్ జర్నలిస్ట్**

దారులన్నీ మూసుకుపోయినప్పుడు మార్గం మార్చుకోకపోతే ఫలితం ఏముంటుంది..? తమకు విశ్వాసం ఉన్నప్పుడు, లక్ష్యం చేరుకోవడానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని భావించిన కాలంలో చావటానికైనా సిద్ధపడ్డారు. ప్రస్తుతం ఆ త్యాగాలతో ఫలితం రాదని అర్థం అయినప్పుడు, అనవసర త్యాగాలు ఆత్మహత్యలతో సమానమని భావించినప్పుడు ప్రత్యామ్నాయం వైపు అడుగులు వేయడం సరైనదని భావించకపోవడమంటే ఆ చర్య యుద్ధ వ్యూహం లేకపోవడమే అవుతుంది కదా..? చాలా ఫీక్ స్థాయిలో స్వప్నించిన దేహాలు ధ్వంసమవుతున్న వేళా మావోయిస్టులు మార్గం మారతుండటాన్ని నిందించడం కంటే స్వాగతించడం చారిత్రిక అవసరం.

ఆపరేషన్ కగార్ పేరుతో సాగుతున్న మారణ హోమంలో మావోయిస్టులపై పాలకులు పైచేయిగానే ఉన్నారనేది చాలా స్పష్టం. 2026, మార్చి నెలాఖరు నాటికి మావోయిస్టులను శాశ్వతంగా నిర్మూలించి.. మావోయిస్ట్ రహిత భారత్‌గా మారుస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించి అందుకు కట్టుబడి ఇప్పటికీ ముందుకు సాగుతున్నది. ఈ నేపథ్యంలో మావోయిస్టు పార్టీ సుప్రీం నంబాల కేశవరావుతో సహా కీలక నేతలు హతం కాబడ్డారు. దీంతో తదనంతర పరిణామాలు చాలా మారుతూ వచ్చాయి. మావోయిస్టు పార్టీలోనూ చర్చలు ఆలోచనలు జరిగినట్లు ఆ పార్టీ కీలక నేతలు ఎంచుకున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ పరిణామాలు బహిరంగ రహస్యమే.

ఇక మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని కేంద్రం సైతం పిలుపునిచ్చింది. దాంతో వందల సంఖ్యలో మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోతున్న పరిస్థితి కూడా చూస్తున్నాం. దేశంలోని ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, జార?ండ్ మినహా మిగతా అన్ని రాష్ట్రాలు మావోయిస్టు రహితంగా మారాయనే చర్చలు సాగుతున్నాయి.

ఇంకోవైపు తాజాగా మావోయిస్టు పార్టీలో అగ్రనేతగా ఉన్న మల్లోజుల వేణుగోపాల్ దాదాపు వంద మంది మావోయిస్టులతో కలిసి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట, అలాగే ఛత్తీస్‌గఢ్ సీఎం ఎదుట మరో మావోయిస్టు అగ్రనేత ఆశన్న సైతం వందల మందితో కలిసి లొంగిపోయరు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి మావోయిస్టులు ఆయుధాలను అప్పగించారు. అయితే మల్లోజుల వేణుగోపాలు, ఆశన్నలు ప్రభుత్వం ఎదట లొంగిపోయిన తీరుపై మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటి లేటర్ల పర్వం కొనసాగి చర్చకు తెరలేపింది. దీంతో వాళ్ల లొంగుబాటు పద్ధతిపై కొంత అసహనం వ్యక్తం చేసిన వారూ ఉన్నారు. ఈ కొనసాగింపులోనే మరో ఇద్దరు అగ్రనేతలైనటువంటి చంద్రన్న, బండి ప్రకాష్ కూడా తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఆయుధాలు పార్టీకి అప్పగించి అనారోగ్య సమస్యల వల్ల జనంలోకి వచ్చామని ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేస్తామని చంద్రన్న ప్రకటించారు. మావోయిస్టు పార్టీని సపోర్ట్ చేస్తున్నట్లు కూడా ప్రకటించారు చంద్రన్న. ఇక మల్లోజుల వేణుగోపాల్, ఆశన్నలను విద్రోహులంటూ చర్చలు, అవాకులపై ఆశన్న చాలా హూందాగా, చెప్పాల్సిన పద్దతిలో తమ వీడియో వాయిస్ ద్వారా క్లారిటీ కూడా ప్రకటించారు. ఈ జరుగుతున్న తీరు అందరికీ తెలిసిందే. అయితే ఇక్కడ చర్చ అంతా మావోయిస్టులు అడవులు వీడటమే సరైనది కాదనే పద్దతిలో చర్చలు సాగుతున్న తీరుపైనే. మావోయిస్టులు అడవుల్లోనే ఉండాలి. అక్కడే చనిపోవాలి. అదే అసలైన విప్లవం, అదే అసలైన త్యాగం అనే తరహాలో చర్చలు కొనసాగించే వారూ లేకపోలేదు. అడవులు వీడటం ముమ్మాటికి విప్లవ ద్రోహమంటూ వారిపై మండిపడినవారూ ఉన్నారు. అయితే కనీసం ప్రతిఘటించే పరిస్థితుల్లో కూడా మావోయిస్టు పార్టీ లేదని పరిస్థితులు, విశ్లేషణలు తేటతెల్లం చేస్తున్న విషయాన్ని పరిగణలోకి తీసుకోకుండా చర్చలు సాగించడం జ్ఞానవంతులు అసలు విషయాన్ని దాటవేయడమే అవుతుంది. అసలు దేశంలో సాయిధపోరాటానికి అవకాశం ఉందా..? అనే అంశం కాకుండా ఇతర అంశాల చుట్టు చర్చల రాద్దాంతం సాగించడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు.

మార్చుకొని బిహార్, జార?ండ్ లాంటి రాష్ట్రాల ఎన్నికలో పోటీ చేస్తున్నారు. ఎమ్మెల్యే, ఎంపీలుగా గెలుస్తున్నారు. ఇతర అనేక రాష్ట్రాల్లోనూ ఈ పార్టీ విస్తరిస్తోంది. మన తెలంగాణలోనూ కొన్ని ఎంఎల్ పార్టీలు ఎన్నికల్లో పోటీ చేసి మనుగడ సాగిస్తున్న విషయం మరువద్దు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ లాంటి పార్టీ ఎన్నికల్లోకి వచ్చి గుమ్మడి నర్సయ్య లాంటివారు ఎమ్మెల్యేగా సుదీర్ఘకాలం ప్రజల మనిషిగా ఉన్నారు. ఇవి మచ్చుకు మాత్రమే. సాయుధ మార్గం వీడి ప్రజల్లోకి వచ్చి ఎన్నికల పంథాను అనుసరించిన పార్టీలు ఫలితాలు సాధిస్తున్నాయి. ఇవన్నీ చరిత్ర రుజువు చేస్తున్నది.

ప్రజలు అడవుల్లో లేరని మావోయిస్టు పార్టీలోని కొందరు కీలకనేతలు గ్రహించారేమో..! అందుకే తమ యుద్ధ వ్యూహం మార్చుకున్నారేమో..! ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడని ఆ పోరులో ప్రజలు భాగస్వామ్యం అయ్యే పరిస్థితి లేని సాయుధ మార్గం ప్రయోజనం లేదనే వాస్తవాన్ని గ్రహించారేమో..అందుకే సాయుధ మార్గం వీడుతున్నారేమో... ఇలాంటి తరుణంలో అడవిని వీడిన నేతలు తమ దారిలో తమతమ పద్దతుల్లో ప్రజల కోసం పనిచేస్తామని ప్రకటిస్తూనే ఉన్నా విషయాన్ని కనీసం పరిగణలోకి తీసుకోకుండా సాయుధ పోరాటాన్ని విసర్జించి బయటికి వచ్చిన వారిని అవమానపరిచేలాగా, అవహేళన చేసే లాగా మాట్లాడటం, తప్పుడుగా దుష్టచారం చేయడం సరైనది కాదు. మావోయిస్టు పార్టీని వీడిన వారుసైతం జనోపకార కార్యాచరణ, ప్రజల విశ్వాసాన్ని పొందేలా ప్రణాళిక ప్రకటించి ముందుకు సాగకపోతే చరిత్ర క్షమించదని వారికి తెలుసు అనే ఆశీద్దాం..! బయటకొచ్చిన వారిని నిందించటం కంటే స్వాగతిద్దాం..!!

# జర్నలిస్టు కుటుంబానికి పరామర్శ



**వేద న్యూస్,కరీంనగర్:**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సీతారాంపూర్ లో వారి స్వగృహంలో జర్నలిస్ట్,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్, కుటుంబానికి ఇటీవల వారి నాన్న అతికం రాములు గౌడ్, మరణించగా కంటెస్టెడ్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ ప్రసన్న హరి కృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్,ప్రవీణ్ రాజ్ ,రాజేష్ , గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేసిన, సేవించిన కఠిన చర్యలు తప్పవు



**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాన్ షాపులు, లాడ్జీలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మిక విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ తెలిపారు. జిల్లాలో గంజాయి లాంటి పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని,టాస్కోర్స్ సిబ్బంది మత్తు పదార్థాలను గుర్తించే నార్కోటిక్ జాగిలలతో తరచు జిల్లా పరిధిలో ఉన్న లాడ్జిలలో, పాన్ షాప్,కిరాణా షాప్ లలో,బస్టాండ్ ప్రాంతాల్లో,రద్దీగాల ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో విన్నూత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలుగు అనార్ధాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో గంజాయి రవాణా చేసిన,అమ్మిన,సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిషేధించిన గంజాయి లాంటి మత్తు పదార్థాల సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# షరతులను ఉపసంహరించుకోవాలి

**వేద న్యూస్, హనుమకొండ :**



జిల్లాలో రైతులు పండించిన పత్తి పంట కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పెట్టిన పరిమితిని వెంటనే ఎత్తివేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎదునూరి వెంకట్రాజం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హన్మకొండ బాలస ముద్రంలోని సంఘం జిల్లా కార్యాలయం లో మునిగాల భిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక ఎకరానికి 7 క్వింటాళ్ల పత్తి పంట ను మాత్రమే కొనుగోలు చేస్తామనే సీసీఐ నిర్ణయం వల్ల కష్టపడి పండించిన మిగ తా పంటను అడ్డికి పావుశేరు రీతిన మద్యదళారీలకు అమ్ముకొనాల్సి వస్తోందని అన్నారు. మధ్య దళారీల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉన్నదని అన్నారు. ప్రభుత్వం రైతుల పక్షమో వ్యాపారు ల పక్షమో చెప్పాలని వెంకటరాజం డిమాండ్ చేశారు.వ్యాపారులకు మేలు చేసి రైతులకు అన్యాయం చేసే ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందుకు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు కొట్టేపాక రవి, అల్వాల రాజు, దొమ్మటి ప్రవీణ్ , మాదాసి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి సింగారంలో పశువైద్య శిబిరం

**వేద న్యూస్,శాయంపేట:**



శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో పోచమ్మ తల్లీ దేవాలయ ఆవరణలో గ్రామంలోని పశువులకు స్థానిక పశువైద్యాధికారి డా.ఏం సునిల్ , ప్రజ్వాల్ సంస్థ సంయుక్తంగా గ్రామంలోని నూటా ఇరవై ఐదు తెల్లజాతి పశువులకు , నూట పదిహేను నల్లజాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు .అనంతరం ప్రజ్వాల్ సంస్థ ప్రతినిధి షేక్. గౌస్ మాట్లాడుతూ మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవని ముందుగానే రైతులు నివారణకు టీకాలు వేసుకొని మూగజీవాలను రక్షించు కోవాలని రైతులు ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్త పడాలని వివరించారు .రాజస్థాన్, గుజరాత్, పశ్చిమ బెంగాల్, కేరళ ,తమిళనాడు లలో పశు సంపద పూర్తిగ లేకుండా నష్టపోవడం జరిగిందని వారు అన్నారు. అందుకు ముందుగా పశువులకు గాలి కుంట వ్యాధులు రాకుండా వేస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సి ఎచ్ రమేష్ బాబు, పి. రవి , ఎన్. సదానందం , గ్రామ రైతులు పెద్దిరెడ్డి తిరుపతిరెడ్డి, దాసరి రాజిరెడ్డి ,దాసరి లక్ష్మరెడ్డి ,చిలుకల కొమురయ్య, పైడీ పెద్దిరెడ్డి, హేమంత్ రెడ్డి, తాళ్ల తిరుపతి, నవయుగ సొసైటీ డైరెక్టర్ కర్ర ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**వేద న్యూస్, పార్వతిపురం మన్యం జిల్లా :**



ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కొండపల్లి శ్రీనివాసరావుతో కలిసి ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాలకు సంబంధించి పలు అభివృద్ధి పనులు మీద చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్లు, కలెక్టర్లు, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వేద న్యూస్



# శాశ్వత పరిష్కారం చూపాలి




**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

గ్రేటర్ వరంగల్ పరిధిలోని హంటర్ రోడ్ ప్రధాన కూడలి (పన్నెండు మోరీల జంక్షన్) వద్ద నివాసం ఉంటున్న సంతోషి మత కాలనీ 1, 2, సాయి నగర్ కాలనీ, బృందావన్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ కాలనీ, బొందివాగు , రామన్న పేటలో పలు కాలనీ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. గత 12 సంవత్సరాల నుండి హంటర్ రోడ్ ప్రాంతం ముంపునకు గురై ఆస్తి నష్టం, ప్రాణ నష్టంతో పాటు వ్యాపార నష్టం వాటిల్లి తమకు తీవ్ర ఆర్థిక నష్టం ఏర్పడి జీవనాధారం కకావికలం అవుతుందిని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి, పాలకులకు, అధికారులకు ఎన్నో సార్లు తమ సమస్యను విన్నవించుకున్నా , పర్యటనలు చేస్తారు తప్ప తమకు ఎటువంటి పరిష్కారం లేదని ఆవేదన వెళ్లగక్కారు. హంటర్ రోడ్ వరద ముంపుకు గురి కాకుండా, కాలనీలు నీట మునగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ‘బిట్ కాయిన్’ డౌన్!

## – ఈ ఏడాది లక్ష డాలర్ల దిగువకు..



**వేద న్యూస్, డెస్క్:**

2025లో బిట్‌కాయిన్ ధర 100000 డాలర్ల దిగువకు భారీగా పడిపోయింది. అప్పులపై ట్రేడింగ్, భారీ లిక్విడేషన్లు ఈ పతనానికి ప్రధాన కారణం. క్రిప్టో మార్కెట్ విలువను 1 ట్రిలియన్ డాలర్ల పైగా తగ్గించింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది బిట్‌కాయిన్ బలహీనత కాదు, మార్కెట్ అస్థిరత. 2025లో బిట్‌కాయిన్ ధర భారీగా తగ్గింది. జూన్‌లో బిట్‌కాయిన్ మొదటిసారిగా 100,000 డాలర్లు (రూ. 83 లక్షల కంటే తక్కువ) కంటే తక్కువకు పడిపోయింది. అక్టోబర్ ప్రారంభంలో దాని గరిష్ట స్థాయి నుండి ఇది దాదాపు 20 శాతం తగ్గింది. ఈ తగ్గుదల మొత్తం క్రిప్టో మార్కెట్ మొత్తం విలువను 1 ట్రిలియన్ డాలర్ల (సుమారు రూ. 83 లక్షల కోట్లు) కంటే ఎక్కువగా తుడిచిపెట్టింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ క్షీణత బిట్‌కాయిన్ బలహీనపడటం వల్ల కాదు. అరువు తెచ్చుకున్న నిధులపై ట్రేడింగ్ కారణంగా ఉంది. దీనివల్ల మార్కెట్లో అస్థిరత సెషన్ పెరిగింది. ఫలితంగా బిట్‌కాయిన్ మాత్రమే కాకుండా ఇతర క్రిప్టో కరెన్సీలు కూడా మార్కెట్లో క్షీణతను చూస్తున్నాయి. నివేదికల ప్రకారం.. ప్రతిరోజూ దాదాపు 3 లక్షల మంది వ్యాపారుల ఖాతాలను బలవంతంగా మూసివేస్తున్నారు. అక్టోబర్ 10న20 బిలియన్ డాలర్ల లిక్విడేషన్ కనిపించింది. ఇది పెద్ద పతనానికి దారితీసింది. చాలా మంది నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రుణాలు తీసుకోవడం ఒక వ్యసనం. ఒక సాధారణ వార్త కూడా మార్కెట్లో భూకంపానికి కారణమవుతుంది. పెట్టుబడిదారులు పెద్ద కొనుగోళ్లు చేస్తారు లేదా అమ్మకాల సెషన్‌ను ప్రారంభిస్తారు. మార్కెట్లో పెద్ద హెచ్చుతగ్గులు ఉన్నాయి. డేటా సంస్థ గ్లాస్‌నోడ్ ప్రకారం.. బిట్‌కాయిన్ 109,000 డాలర్ల మద్దతు స్థాయిని అధిగమించి ఇప్పుడు 103,500 డాలర్ల దగ్గర ట్రేడవుతోంది. తదుపరి మద్దతు స్థాయి 99,000 డాలర్ల దగ్గర ఉంది. మార్కెట్ పడిపోతే ఈ మద్దతు ధర భద్రతా వలయంగా పనిచేస్తుంది. క్రిప్టోక్వాంట్ డేటా ప్రకారం.. హాస్, నవ్వే, గాస్ వంటి స్వల్పకాలిక వ్యాపారుల కారణంగా మార్కెట్ భారీ నష్టాలను చవిచూస్తోంది. ఈ నివేదిక ప్రకారం.. ఈరోజే దాదాపు 30,000 బిట్‌కాయిన్‌ల నష్టం కనిపించింది. ఇది పెట్టుబడిదారులను భయపెట్టింది. అనే సూచిక 1 దగ్గర ఉంది. లాభాల స్వీకరణ కారణంగా ఈ నష్టం జరిగిందని నిపుణులు భావిస్తున్నారు. రీసెర్చ్‌లో చీఫ్ అనలిస్ట్ సీన్ యంగ్ ప్రకారం.. పెద్ద కంపెనీలు నిరంతరం బిట్‌కాయిన్‌ను కొనుగోలు చేస్తున్నాయి. యుఎస్–చైనా వాణిజ్య ఒప్పందం, స్టాక్ మార్కెట్‌లో మెరుగుదల, క్రిప్టో మార్కెట్‌లో మెరుగుదల నవంబర్‌లో మెరుగుపడే అవకాశం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మార్కెట్ ప్రస్తుతం ముఖ్యమైన 111,000 డాలర్ల 113,000 డాలర్ల స్థాయిల మధ్య ఉంది. బిట్‌కాయిన్ ఈ స్థాయిని అధిగమించినట్లయితే బుల్లిష్ ట్రెండ్‌ను చూడవచ్చు.

# ‘ఆర్సీబీ’ ఫర్ సేల్..!

## – కొనుగోలుకు పలు కంపెనీల ఆసక్తి



**వేద న్యూస్, డెస్క్:**

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తో పాటు వుమెన్స్ ప్రీమియర్ లీగ్ విజేతలైన రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీని అమ్మకానికి పెట్టినట్లు తెలుస్తోంది. ఆ రెండు ఫ్రాంచైజీలకు చెందిన ఓనర్ కంపెనీ డియాజియో.. అమ్మకానికి చెందిన ప్రాసెస్‌ను మొదలుపెట్టింది. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ వరకు ఆ ప్రక్రియ పూర్తి అవుతుందని కూడా ఆ కంపెనీ విశ్వాసాన్ని వ్యక్తం చేసింది. ఐపీఎల్, డబ్ల్యూపీఎల్ ఫ్రాంచైజీల అమ్మకానికి చెందిన విషయాన్ని బుధవారం బాంబే స్టాక్ ఎక్స్‌చేంజ్‌కు వెల్లించారు. రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ సంస్థలో వ్యూహాత్మక పెట్టుబడులకు చెందిన సమీక్ష జరుగుతున్నట్లు డియాజియో సంస్థ పేర్కొన్నది. ఆర్సీబీ లో ప్రస్తుతం యునైటెడ్ స్పిరిట్స్ కంపెనీ పెట్టుబడులు ఉన్నాయి. పెట్టుబడుల కోసం ఆర్సీబీని అమ్మే ప్రక్రియ మొత్తం 2026, మార్చి 31వ తేదీ వరకు ముగుస్తుందని అధికారులు చెబుతున్నారు. సెక్యూర్టీస్ అండ్ ఎక్స్‌చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాలోని రెగ్యులేషన్ 30 ప్రకారం స్టాక్ ఎక్స్‌చేంజ్‌కు లేఖ రాసినట్లు డియాజియో, యూఎస్ఎల్ పేర్కొన్నాయి. ఆర్సీబీ ఫ్రాంచైజీని కొనుగోలు చేసేందుకు పలు కంపెనీలు ఆసక్తిగా ఉన్నట్లు కూడా తెలుస్తోంది. ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీలైన అదానీ గ్రూపు, జీఎస్‌డబ్ల్యూ జిందాల్ గ్రూపు, ఆదార్ పూనావాలాకు చెందిన సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, ఢిల్లీలోని రవి జైపురియాకు చెందిన దేవయాని ఇంటర్నేషనల్ గ్రూపు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.

# భారతీయ ‘దారు’ జోరు!

## – అమ్మకాల్లో దుమ్మురేపుతున్న ఇండియన్ లిక్కర్




**వేద న్యూస్, డెస్క్:**

భారత్ ప్రపంచ ఆల్కహాల్ మార్కెట్‌లో అద్భుతమైన వృద్ధిని సాధిస్తోంది. ఆల్కహాల్ అమ్మకాలలో ఇతర దేశాలను అధిగమిస్తూ, భారతీయ బ్రాండ్లు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయి. 2025 ప్రథమార్థంలో అమ్మకాలు 7 శాతం పెరిగాయి, ముఖ్యంగా విస్కీ అత్యధిక అమ్మకాలు నమోదు చేసింది. ప్రపంచ ఆల్కహాల్ మార్కెట్‌లో ఇండియా సత్తా చాటుతోంది. ఆల్కహాల్ అమ్మకాలలో భారత్ ప్రపంచంలోని ఇతర దేశాలను అధిగమించింది. ఆల్కహాల్ మార్కెట్‌లో భారతీయ కంపెనీలు దుమ్మురేపుతున్నాయి. ఈ భారతీయ బ్రాండ్ విదేశీ ఆల్కహాల్ ప్రియులను పిచ్చివాళ్లను చేసింది. ఈ బ్రాండ్ దాని నాణ్యత, ప్రజాదరణ కారణంగా ప్రపంచంలోనే పెద్ద ఎత్తుకు చేరుకుంది. 2025 ప్రథమార్థంలో భారత్ మొత్తం పానీయాల ఆల్కహాల్‌అమ్మకాలలో అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. నివేదిక ప్రకారం జనవరి నుండి జూన్ వరకు అమ్మకాలు సంవత్సరానికి 7 శాతం పెరిగి 440 మిలియన్ లీటర్లకు పైగా పెరిగాయి. స్పిరిట్స్ విభాగంలో భారతీయ విస్కీ అత్యధిక అమ్మకాలను నమోదు చేసింది. విస్కీ వార్షిక ప్రాతిపదికన 7 శాతం వృద్ధిని నమోదు చేసింది. వోడ్కా 10 శాతం వృద్ధిని సాధించగా, రమ్ 2 శాతం వృద్ధిని సాధించగా, జిన్, జెనెవర్ 3 శాతం వృద్ధిని సాధించాయి. ఆసియా పసిఫిక్ పరిశోధనా అధిపతి సారా కాంప్‌బెల్, విస్కీ అత్యధికంగా అమ్ముడైన వర్గం అని పేర్కొన్నారు. ప్రపంచ మార్కెట్లో ఇండియా స్థానం సెమీ–వార్షిక నివేదిక ప్రకారం.. భారత్ 20 ప్రపంచ మార్కెట్లలో అత్యంత వేగవంతమైన అమ్మకాలకు కొత్త రికార్డును సృష్టించింది. ఈ ఆల్కహాల్ అమ్మకాల ప్రపంచంలో ఇండియాతో పాటు చైనా, యుఎస్, బ్రెజిల్, రష్యా, మెక్సికో, జర్మనీ, జపాన్, యుకె ఇతర దేశాలు ఉన్నాయి. 2027 నాటికి భారత్ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆల్కహాల్ ఉత్పత్తిదారుగా అవతరిస్తుందని, 2033 నాటికి జపాన్, జర్మనీని అధిగమిస్తుందని పేర్కొన్నారు.

# ‘ఫంకీ’ రిలీజ్ డేట్ ఫిక్స్

## – డైరెక్టర్‌గా ప్రేక్షకుల ముందుకు విశ్వక్..




**వేద న్యూస్, డెస్క్:**

టాలీవుడ్‌లో ఫ్యామిలీ, యూత్ ఫాలోయింగ్ ఉన్న యంగ్ యాక్టర్లలో ఒకరు విశ్వక్‌సేన్ . ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న చిత్రం ‘ఫంకీ’. జాతిరత్నాలు ఫేం కేవీ అనుదీప్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో కోలీవుడ్ భామ కయాదు లోహర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లకు మంచి స్పందన వస్తుంది. కామెడీ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ మూవీ షూటింగ్ హైదరాబాద్‌లో కొనసాగుతోంది. మరోవైపు ఈ సినిమాను ఎప్పుడు విడుదల చేస్తారనే దానిపై మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. ఫంకీ చిత్రాన్ని 2026 ఏప్రిల్ 3న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. ఇందులో విశ్వక్ సేన్ సినీ దర్శకుడిగా నటిస్తుండగా.. కయాదు లోహర్ నిర్మాతగా కనిపించనుంది. తాజా లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. అల్లూరి సినిమా తర్వాత కయాదు లోహర్ తెలుగులో చేస్తున్న రెండో సినిమా ఇది. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌పై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ మూవీ సినీ ఇండస్ట్రీపై సెటైరికల్‌గా తెరకెక్కుతూ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది.

# మాజీ క్రికెటర్ల ఆస్తుల జప్తు!

## – సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌ల ప్రాపర్టీస్‌పై..
## – ఈడీ ఉత్తర్వులు జారీ



**వేద న్యూస్, డెస్క్:**

భారత మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌లకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాక్ ఇచ్చింది. బెట్టింగ్ యాప్ కేసులో ఇద్దరికి చెందిన రూ. 11.14 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ సైట్ వన్ ఎక్స్‌బెట్‌కు సంబంధించిన కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ధావన్‌కు చెందిన రూ. 4.5 కోట్ల విలువైన స్థిరాస్తిని, రూ. 6.64 కోట్ల విలువైన రైనా మ్యూచువల్ ఫండ్స్‌ను జప్తు చేసేందుకు ఈడీ తాత్కాలిక ఉత్తర్వు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌లను ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రశ్నించింది. దర్యాప్తు సమయంలో వారి వాంగ్మూలాలు నమోదు చేసింది. అక్రమ బెట్టింగ్ సంబంధించిన పలు కేసులను ఈడీ ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నది. ఇలాంటి బెట్టింగ్ యాప్స్ చట్టవిరుద్ధం మాత్రమే కాకుండా పెద్ద ఎత్తున మనీలాండరింగ్‌కు దోహదపడుతాయని కేంద్ర దర్యాప్తు సంస్థ భావిస్తున్నది. ఈ యాప్‌లో లక్షలాది మంది వ్యక్తులు, పెట్టుబడిదారులను రూ. కోట్లు మోసం చేశాయని, పెద్ద మొత్తంలో పన్ను ఎగవేస్తున్నట్లుగా ఆరోపణలున్నాయి. బెట్టింగ్స్ యాప్స్‌కు మద్దతుగా పలువురు ప్రముఖ సినీతారలు, క్రికెటర్లు ప్రచారం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర దర్యాప్తు సంస్థ.. ఇప్పటికే నమోదైన కేసుల ఆధారంగా రంగంలోకి విచారణ జరుపుతున్నది. ఇందులో భాగంగా పలువురు సినీ తారలు, మాజీ క్రికెటర్ల పాత్రపై ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ఇప్పటికే పలువురు నటీనటులు, క్రికెటర్లకు నోటీసులు ఇచ్చి విచారణ జరిపింది. 1ఎక్స్ బెట్, దాని ప్రతినిధులను బెట్టింగ్‌ను ప్రోత్సహించేలా ఇద్దరు మాజీ క్రికెటర్లతో ఎండార్స్‌మెంట్ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లుగా ఈడీ దర్యాప్తులో తేలింది. ఈ ఇద్దరితో పాటు ఇదే బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో గతంలో మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, నటీనటులు సోనుసూద్, ఊర్వశి రౌతేలా, మిమి చక్రవర్తి, అంకుష్ హజ్రాతో పాటు పలువురిని ప్రశ్నించిన విషయం తెలిసిందే.

# ‘మోనాలిసా’ టాలీవుడ్ ఎంట్రీ



**వేద న్యూస్, డెస్క్:**

కుంభమేళాలో పూసలు అమ్ముతూ సాధారణ జీవితం గడిపిన ఓ అమ్మాయి ఒక్కసారిగా సోషల్ మీడియాలో స్టార్‌గా మారింది. ఆమె పేరే మోనాలిసా. తేనెపట్టు వంటి కళ్లతో, చక్కని చిరునవ్వుతో, అమాయకమైన హావభావాలతో నెటిజన్ల హృదయాలను గెలుచుకుంది. మహాకుంభ్ మేళాలో పూసలు అమ్ముతుండగా ఆమె వీడియోలు వైరల్ కావడంతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది. మధ్యప్రదేశ్‌కి చెందిన మోనాలిసా తన కుటుంబంతో కలిసి మహాకుంభ్ మేళాకు వెళ్లి పూసల దండలు అమ్ముతుండగా కొందరు వ్యక్తులు ఆమెను వీడియో తీయడంతో ఆ వీడియో నెట్టింట వైరల్ అయింది.